జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 27 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 5



## ఘనంగా శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు

- హాజరైన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క
- డిప్యూటీ సీఎంకు శాలువాతో సన్మానించిన ఆర్య వైశ్య మండల సంఘం
- సినిమా హాల్ సెంటర్లో రింగును ఏర్పాటు చేసి మహాత్మా గాంధీ, చత్రపతి, శివాజీ విగ్రహాలను పెట్టాలంటూ భట్టికి వినతి పత్రం అందజేసిన మండల ఆర్యవైశ్య సంఘం
- సానుకూలంగా స్పందిం



చిన బట్టి విక్రమార్క
- రింగును ఏర్పాటు చేసి విగ్రహాలను పెట్టిస్తానంటూ

హామీ ఇచ్చిన బట్టి
- సంతోషించిన మండలం ఆర్యవైశ్య సంఘం

2 లో...

- "ప్రజా జ్యోతి" వరుస కథనాలకు ఎట్టకేలకు స్పందించిన అధికారులు
- అనుమతి లేదని ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.. హద్దు రాళ్లను ఎప్పుడు తొలగిస్తారు.?
- ఫ్లెక్సీ ఏర్పాటు రోజే హద్దు రాళ్లను తొలగించకూడదా.?
- ఫ్లెక్సీ పెట్టడం ఒకసారి అయితే.. హద్దు రాళ్లను తొలగించడం మరొక సారా.?
- అధికారులను ప్రశ్నిస్తున్న స్థానికులు

ప్రజాజ్యోతి ఎఫెక్ట్




# అనుమతి లేని వెంచర్ కు ఫ్లెక్సీ ఏర్పాటు







**బోనకల్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో వైరా – జగ్గయ్య పేట ప్రధాన రహదారిలో ఇండియన్ పెట్రోల్ బంకు పక్కన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన అనుమతి లేని వెంచర్ కు శనివారం బోనకల్ ఇంచార్జ్ ఎంపీఓ శ్రీనివాసరెడ్డి బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి , పంచాయతీ సిబ్బందితో కలిసి హెచ్చరికలతో ఈ వెంచర్కు అనుమతి లేదంటూ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు. ఈ అనుమతి లేని వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసి అమాయక ప్రజలు మోసపోకుండా ఉండాలని "ప్రజా జ్యోతి" దినపత్రిక కథనానికి అధికారులు ఎట్టకేలకు గుర్తించారు. వెంటనే అధికారులు ఈ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ అనుమతి లేని వెంచర్లో ప్లాట్లు విక్రయించకూడదని, ఈ వెంచర్ కు స్థానిక గ్రామపంచాయతీ నుండి ఎటువంటి

మిగతా 2 లో...

## కాంగ్రెస్ పార్టీ గొప్ప సైనికుడిని కోల్పోయింది



- జావేద్ మరణం నన్ను తీవ్రంగా కలచివేసింది
- జావేద్ కుటుంబం బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది
- మహమ్మద్ జావేద్ సంస్మరణ సభలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కాంగ్రెస్ నాయకుడు ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ మృతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జావేద్ చిత్రపటానికి మొదటగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మహమ్మద్ జావిద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్

మిగతా 2 లో...

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత... లైన్స్ క్లబ్

- అర్బన్ పార్క్ లో మొక్కలు నాటిన లయన్స్ సభ్యులు
- ఘనంగా ముగిసిన పర్యావరణ వారోత్సవం



2 లో...

## కల్లూరులో పెట్రోల్-డీజిల్ కృత్రిమ కొరత సృష్టి

- క్యాన్లతో బారులు తీరిన వాహనదారులు
- అధిక ధరలకు బంకుల పన్నాగం





**కల్లూరు, ఏప్రిల్ 26 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలంలోని పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద అనూహ్య పరిస్థితి నెలకొంది. పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరగనున్నాయనే పుకార్లతో వాహనదారులు క్యాన్లు, బాటిళ్లతో బంకుల ముందు బారులు తీరుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, మండలంలోని పలు ఫిల్లింగ్ స్టేషన్ల యజమానులు స్టాక్ లేదు, డీజిల్ అయిపోయింది అంటూ బోర్డులు పెడుతున్నారు. అయితే ధరలు పెరిగే అవకాశం ఉందని, అధిక రేట్లకు అమ్ముకునేందుకే కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఈ పుకార్ల కారణంగా ప్రజలు భయాందోళనకు గురై అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేసుకునేందుకు ఎగబడుతున్నారు. దీంతో నిత్యావసర పనులకు వెళ్లే వారికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వినియోగదారులు

మిగతా 2 లో...

## ఘనంగా శ్రీ వాసవి మాత జన్మదిన వేడుకలు



**బోనకల్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారం గా "రాష్ట్ర పండుగగా" ప్రకటించింది. ప్రతి సంవత్సరం "వైశాఖ శుక్ల పక్ష దశమి" నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఈ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దానిలో భాగంగా బోనకల్ మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గో పూజ, అమ్మవారి జయంతి ఉత్సవాలు , విశిష్ట పూజా కార్యక్రమాలను బోనకల్లోని ఖమ్మం రోడ్ నందు గల శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో ఆర్యవైశ్య సోదర, సోదరీ మణుల భక్తి భావనలతో నిర్వహించారు. ఈవేడుకలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. శ్రీ కనక దుర్గా అమ్మవారి ఆలయం లో డిప్యూటీ సీఎం బట్టికి బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం ధన్యవాదములు తెలుపుతూ పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా బోనకల్ పంచాయతీ కార్యాలయం వద్ద సినిమా హాల్ సెంటర్లో రింగును ఏర్పాటు చేసి అక్కడ మహాత్మా గాంధీ, ఛత్రపతి శివాజీ విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి ఒక మెమొరాండం అందజేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి కూడలి ని ( రింగ్ ) ఏర్పాటు చేసి అందులో మీరు కోరిన విధంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బోనకల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెడే వెంకటేశ్వర రావు , సంఘ సభ్యులు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి కిషోర్ బాబు, పాసంగులపాటి కోటేశ్వరరావు, రావినూతల సర్పంచ్ బద్రు నాయక్ , ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు , చావా వెంకటేశ్వరరావు, బోనకల్ సాయిబాబా టెంపుల్ చైర్మన్ మోహన్ రావు పాల్గొన్నారు.

## కల్లూరులో పెట్రోల్-డీజిల్ కృత్రిమ కొరత సృష్టి

(మొదటి పేజీ తరువాయి...)

పుకార్లను నమ్మి ఇబ్బంది పడవద్దని, కృత్రిమ కొరత సృష్టిస్తున్న బంకులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. కల్లూరు మండల రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు వెంటనే స్పందించి అన్ని పెట్రోల్ బంకుల్లో తనిఖీలు చేపట్టాలని, యజమానులకు స్పష్టమైన గైడ్ లైన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని కోరుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత... లైన్స్ క్లబ్

**సత్తుపల్లి ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి )** సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ వారోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి అర్బన్ పార్క్లో వివిధ రకాల మొక్కలను నాటారు.లయన్స్ క్లబ్ సేవల విస్తరణ విభాగం (జీఏటీ) బాధ్యులు మందపాటి ప్రభాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్ ఆధ్వర్యంలోజరిగిన ఈకార్యక్రమంలోసత్తుపల్లిఎంఈఓరాజేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇచ్చిన పిలుపు మేరకు వారం రోజుల పాటు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజలకు గుడ్డ సంచులు పంపిణీ చేయడం, పర్యావరణ పరిశుభ్రత, కాలుష్య నివారణ, శుభ్రమైన తాగునీటి ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు.సర్వింగ్ నేచర్,సర్వింగ్ హ్యూమానిటీ, టుగెదర్ ఫర్ ఎ గ్రీనర్ టుమారో అనే నినాదాలతో ఈ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఆదివారం జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో అర్బన్ పార్క్ బాధ్యులు రాయల ప్రశాంత్తో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు రమణ, పెనుగొండ రమేష్, ఎస్కే వలీ, పసుపులేటి నాగేశ్వరరావు, మిద్దె శ్రీనివాస్, రహమత్ పాష, చల్లగుళ్ళ అప్పారావు, కొత్తూరు సత్యనారాయణ, కొంగర రమేష్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని వెంచర్ కు ఫ్లెక్సీ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి...)

అనుమతులు పొందలేదని, ఈ వెంచర్లో ఎవరైనా ప్లాట్లు కొనుగోలు చేస్తే వారి సొంత బాధ్యతపై కొనుగోలు చేసినట్లే భావించబడునని, గ్రామపంచాయతీ ఎటువంటి బాధ్యత వహించదని అధికారులు ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు. అనుమతి లేని వెంచర్ పై వరుసగా " ప్రజా జ్యోతి " దినపత్రిక లో వచ్చిన కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. కానీ వెంచర్లో 80% ప్లాట్లు అమ్మకాలు పూర్తయినట్లు కూడా తెలుస్తుంది.? ఈ అనుమతి లేని వెంచర్లో ప్లాట్లు కొన్న కొనుగోలుదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు తెలుస్తుంది.? ఈ అనుమతి లేని వెంచర్లో 80 శాతం ప్లాట్లను కూడా అధిక రేట్లకు అమ్మి అమాయక ప్రజలను రియల్టర్ మోసం చేస్తున్నట్లు తెలుస్తుంది.? అసలు విషయం ఏమిటంటే ఈ అనుమతి లేని వెంచర్ ఏర్పాటు చేసి రెండు నెలలు పూర్తయినా తర్వాత అధికారులు ఎట్టకేలకు స్పందించడం గమనార్హం. అసలు విషయం ఏమిటంటే ఎట్టకేలకు స్పందించిన ఈ అధికారులు అనుమతి లేని వెంచర్ లో హెచ్చరికలతో ఈ వెంచర్కు అనుమతి లేదంటూ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు బాగానే ఉన్నది. కానీ మరి ఈ అనుమతి లేని వెంచర్ లో బాతిన హద్దురాళ్ళను ఎప్పుడు తొలగిస్తారు అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.? ఫ్లెక్సీ పెట్టడం ఒకసారి అయితే హద్దు రాళ్లను ను తొలగించడం మరొకసారా.? వెంచర్ కు అనుమతి లేదని అధికారులు ఫ్లెక్సీ పెట్టిన రోజే హద్దు రాళ్లను తొలగించకూడదా అంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం అనుమతులు లేకుండా వెంచర్ ను ఏర్పాటు చేయడం, హద్దురాళ్ళను బాతటం చట్టరీత్యా నేరమని అధికారులకు తెలిసిన అనుమతి లేదని ఫ్లెక్సీ ఒకటే ఏర్పాటు చేసి వెళ్లిపోవడంపై పలు విమర్శలు కూడా వస్తున్నాయి. అనుమతి లేని వెంచర్లో ఏర్పాటుచేసిన హద్దు రాళ్లను అధికారులు తొలగించకూడదా అంటూ స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా ఈ అనుమతి లేని వెంచర్ కు అనుమతులు వచ్చేవరకు అధికారులు నిఘా పాటిస్తారా లేదా చూద్దాం .?

# కాంగ్రెస్ పార్టీ గొప్ప సైనికుడిని కోల్పోయింది

(మొదటి పేజీ తరువాయి...)

చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు నున్నా నాగేశ్వరరావు ఇతర సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహమ్మద్ జావేద్ మరణం కాంగ్రెస్ పార్టీకి, ఖమ్మం జిల్లాకు తీరని లోటు అన్నారు.జావేద్ మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. భవిష్యత్తులో సమాజానికి ఎంతో సేవ చేయగలిగే వ్యక్తిని మనం కోల్పోయామని బాధాతప్త హృదయంతో పేర్కొన్నారు.నేను ఎప్పుడు ఖమ్మం పర్యటనకు వచ్చినా, పర్యటన ముగిసే వరకు జావేద్ తనతోనే ఉండేవారని అన్నారు.కానీ దురదృష్టవశాత్తు సత్తుపల్లి, అశ్వరావుపేట పర్యటనలో ఆయన లేరని ఆవేదనతో చెప్పారు.విద్యార్థి నాయకుడిగా (ఎన్ ఎస్ యు ఐ ), యువజన కాంగ్రెస్ నాయకుడిగా పార్టీ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న వ్యక్తి మహమ్మద్ జావేద్ అని డిప్యూటీ సీఎం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ విలువలను, సిద్ధాంతాలను స్పష్టంగా వివరించే గొప్ప వక్తగా



జావేద్ను భట్టి విక్రమార్క అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక వంటి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా జావేద్ను నియమించేటప్పుడు ఆయన సామర్థ్యంపై తనకు పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. ఆ బాధ్యతను ఆయన సమర్థవంతంగా నిర్వహించారన్నారు.ఏఐసీసీ ప్లీనరీ సమావేశాల్లో సేవాదళ్ యూనిఫాంలో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ,జాతీయ స్థాయి నాయకుల దృష్టిని కూడా మహమ్మద్ జావేద్ ఆకర్షించారని గుర్తు చేశారు.జావేద్ మరణం పార్టీకి ఒక గొప్ప సైనికుడిని కోల్పోవడమేనని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా నివాళులర్పించారు.జావేద్ కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, పార్టీ నిర్వహించే మేధోమథన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారన్నారు. అక్కడ నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడానికి ప్రయత్నించేవారని తెలిపారు.రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్, సేవా గ్రామ్ వంటి శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని, ఒక క్రమశిక్షణ కలిగిన సైనికుడిలా పార్టీ కోసం పనిచేశారని కొనియాడారు.రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు,పెద్ద పదవుల్లో ఉన్నవారే పార్టీని వీడి వెళ్తున్న సమయంలో జావేద్ నిబద్ధతతో పార్టీలోనే కొనసాగారని గుర్తుచేశారు. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించి, అందరినీ ఒప్పించి మరీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా జావేద్కు బాధ్యతలు అప్పగించామని చెప్పారు.గత పదేళ్లుగా జిల్లాలో పార్టీకి ఎమ్మెల్యేలు లేకపోయినా, ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా అధైర్యపడకుండా పోరాటాలు చేశారని భట్టి విక్రమార్క తెలిపారు. కార్యకర్తలను అరెస్ట్ చేసినా, పోలీసులు లాఠీచార్జ్ చేసినా వెరవకుండా, ఎవరికీ తలవంచకుండా పార్టీ సిద్ధాంతాల కోసం జావేద్ పనిచేశారని కొనియాడారు. ఖమ్మం నగరంలోని ప్రతి డివిజన్లో కమిటీలను వేసి,అధ్యక్షులను నియమించి,ఫోటోలతో కూడిన ఐడి కార్డులు ఇచ్చి పార్టీని వ్యవస్థీకృతం చేశారని ప్రశంసించారు. జావేద్ ఖమ్మంలో రూపొందించిన ఈ ఆర్గనైజేషన్ మోడల్ను చూసి,అప్పటి రాష్ట్ర పార్టీ ఇన్-ఛార్జ్ మాణిక్యం ఠాగూర్, ఇతర జిల్లా అధ్యక్షులు కూడా ఆశ్చర్యపోయారని అన్నారు.జావేద్ కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డిప్యూటీ సీఎం చెప్పారు. ఆ కుటుంబాన్ని ఏనాడూ ఒంటరి చేయబోమని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.జావేద్ ఇద్దరు పిల్లల బాధ్యతను పార్టీ తీసుకుంటుందని చెప్పారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు





**మధిర ప్రజా జ్యోతి** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు శ్రద్ధాభక్తులతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు, మహిళలు,కమిటీ సభ్యులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వాసవి మాత జయంతి వేడుకలలో భాగంగా దేవాలయ అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు వాసవి మాత పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మధిర శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం (రామాలయం )నుండి మేళతాళాల నడుమ పెండ్లికుల,మిధునకుల,పునగశిలతో పాటు అన్ని గోత్రీకులవారు పసుపు, కుంకుమ,గంధం,కొబ్బరి చిప్పలు,జాకెట్ ముక్కలు, గాజులు,పూలు,బియ్యం,బెల్లం వంటి సామగ్రితో కన్యలు, సుహాసినిలు ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికిచేరుకున్నారు.లలితాసహస్రనామ పారాయణ కమిటీ (మధిర ) ఆధ్వర్యంలో శ్రీ వాసవి సహస్రనామ స్తోత్రపారాయణంనిర్వహించారు.అనంతరం లక్ష మల్లెలతో అర్చనగా శ్రీ వాసంతి కుసుమార్చన (మల్లెపూలతో ప్రత్యేక పూజ )నిర్వహించారు. భక్తుల సమక్షంలో శ్రీ వాసవి హోమం ఘనంగా జరిగింది. పూర్ణాహుతి,నీరాజన, మంత్ర పుష్పం నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం మొత్తం భక్తి వాతావరణంలో వైభవంగా సాగి, శ్రీ వాసవి మాత కృపతో ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.కమిటీ సభ్యులు ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కార్మికుల పోరాటంతోనే 8 గంటల పని దినం

- సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు
- బోనకల్ స్టడీ సర్కిల్లో "మే డే విశిష్టత" గురించి పాఠం బోధిస్తున్న పొన్నం





**బోనకల్, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):** కార్మికుల ఐక్య పోరాటంతోనే దేశంలో 8 గంటల పని దినం వచ్చిందని సిపిఎం ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో "మే డే విశిష్టత" గురించి ఆయన పాఠం బోధించారు. ఈ స్టడీ సర్కిల్ కు కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ స్టడీ సర్కిల్ లో పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... 1948 లో కారల్ మార్క్స్ రాసిన కమ్యూనిస్టు మేనిఫెస్టోలో మొదటి పదం "ప్రతి సమాజ చరిత్ర వర్గ పోరాటాల చరిత్ర" అని, చివరి పదం "ప్రపంచ కార్మికుల్లారా ఏకంకండి పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప" అని ఆనాడే చెప్పారని అన్నారు. కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగా 8 గంటల పని దినం వచ్చిందని ఆరోజు గుర్తుగా ప్రతి సంవత్సరం మే 1వ తారీకు ప్రపంచ కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలియజేశారు.

ఈ స్టడీ సర్కిల్ కు పార్టీ సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు పిల్లలమర్రి వెంకట అప్పారావు, కూచిపూడి మురళి, గుగులోతు నరేష్, సిఐటియు నాయకులు బోయినపల్లి వీరబాబు, బూర్గుల అప్పచారి, పార్టీ సీనియర్ నాయకులు చలమల హరి కిషన్ రావు, బొప్పాల రమేష్, చేపూరి వెంకటేశ్వర్లు, కంసాని సూర్యప్రకాశ్రావు, గద్దె రామారావు, కుక్కల కోటేశ్వరరావు, బిల్లా విశ్వనాథం తదితరులు హాజరయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మొట్లగూడం గ్రామానికి చెందిన తేజశ్రీ నాగలక్ష్మి – శ్రీనివాస్ ల వివాహము ఆదివారం మొట్లగూడెం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ వివాహానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, టీపీసీసీ వైరా అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కనకం పవన్ కళ్యాణ్, కనకం ఉపేందర్, మొట్లగూడెం సర్పంచ్ పొడుగు పెంటయ్య, ఉప సర్పంచ్ తాటి రామారావు, రావోజి తండా సర్పంచ్ భూక్య బాలు, చీమలపాడు సర్పంచ్ మాలోతు లలిత బావుసింగ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ట్రాక్టర్ పల్టీ...డ్రైవర్ మృతి





**నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీకొట్టి... డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన యడవల్లి నాగేశ్వరరావు (51) ఆదివారం ట్రాక్టర్ డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్తున్నాడు. బుద్దారం–చెరువుమాధారం రహదారి లో దేవాలయం సమీపంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీకొట్టింది. దీంతో నాగేశ్వరరావు కు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తీసుకరాగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు–నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో మృతదేహం కు పోస్టుమార్టమ్ నిర్వహించారు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## మూడు నెలల బియ్యం తరలింపులో ఆదర్శం ఎంఎల్ఎస్ పాయింట్ అభినందనలు, సన్మానం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ బియ్యం సరఫరా లో సకాలంలో దుకాణాలకు చేర్చి..జిల్లాలోనే ఆదర్శంగా నేలకొండపల్లి మండల లెవల్ స్టాక్ పాయింట్ ఆదర్శంగా నిలిచింది. నేలకొండపల్లి మండల లెవల్ స్టాక్ పాయింట్ పరిధిలో కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ మండలాలు ఉన్నాయి. మొత్తం 119 ప్రభుత్వ చౌక దుకాణాల కు గాను, 3,900 మెట్రిక్ టన్నుల బియ్యం ను సరఫరా చేశారు. ప్రభుత్వం సరఫరా చేయాల్సిన మూడు నెలల బియ్యం ను ప్రతీ దుకాణాలకు అనుకున్న సమయం కంటే ముందుగా నే తరలించి, జిల్లాలోనే ఆదర్శంగా నిలిచారు. జిల్లా సివిల్ సప్లై అధికారులు నేలకొండపల్లి మండల లెవల్ స్టాక్ పాయింట్ అధికారులను, హమాలీలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద సన్మాన కార్యక్రమం చేపట్టారు. సివిల్ సప్లై గోడౌన్ ఇంచార్జీ గుగులోత్ లక్ష్మణ్ మాట్లాడారు... హమాలీలు, సిబ్బంది సమన్వయంతో బియ్యం తరలింపు సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోడౌన్ సిబ్బంది, హమాలీలు పాల్గొన్నారు.



## సి.పి.ఐ. కార్యదర్శివరద నరసింహారావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 60 డివిజన్ లలో కూడా కార్పొరేషన్ అధికారులు 50 డిగ్రీలు దాటితే రోడ్లమీద నీళ్లు చల్లాలి మరియు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి కానీ వారు పట్టించుకోకపోవడం వలన ఆయా డివిజన్లో ప్రజలతో మమేకమైన భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులలో ఒకరైన వన్ టౌన్ కార్యదర్శి వరద నర్సింహారావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన అంశం ఈ పరిధిలో గల చలివేంద్ర ఏర్పాటు చేయడం ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ ఇంచార్జ్ బాగా హేమంతరావు ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల యొక్క సమస్యలను నిరంతరం ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లాలని భాగం హేమంతరావు మాట్లాడుతూ 15,19,22, డివిజన్ ల పరిధిలో గల ముస్తఫా నగర్ మరియు స్తంభాన్ని నగర్ అల్లిపురం కొత్తగూడెం, మమతా రోడ్ లో ప్రతిరోజు ఖమ్మం వచ్చి పోయే ప్రజానీకాం అందరు కూడా ఈ చలివేంద్రంలో ఉన్నటువంటి చల్లటి నీరును త్రాగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్థానికులు కోరారు ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందువలన బాడీలో ప్రతి మానవుడు 70% వాటరు ఉండాలి కాబట్టి బయట వాటర్ కొనాలంటే ఒక బాటిల్ 20 రూపాయలు వేచించి కొనాల్సి వస్తుంది కాబట్టి చేతనేనంత మేరకు ప్రజలకు సేవ చేసే కార్యక్రమాలు చేస్తున్న దాని భాగంలో ఈ చలివేంద్రం లో స్వచ్ఛమైన నీరు మినరల్ వాటర్ ని ఏర్పాటు చేయడం జరిగింది వన్ టౌన్ శాఖ కమ్యూనిస్టు పార్టీ కి మరోసారి ధన్యవాదాలు తెలియజేశారు. వన్ టౌన్ కార్యదర్శి వరద నర్సింహారావు మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి కొరత కారణంగా నగర ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రజల సేవే తమ పార్టీ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. వేసవిలో ప్రతి ఒక్కరికీ తాగు నీరు అందుబాటులో ఉండేలా సిపిఐ వన్ టౌన్ ఏరియా ప్రాంత నాయకులు చూస్తారని తెలియజేశారు, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. నగర ప్రజలు సిపిఐ పార్టీ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి చలివేంద్రాలు మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, యం.డి.సలామ్, యానాల సాంబశివా రెడ్డి, సిపిఐ కార్పోరేటర్ బిజి క్లెమెంట్ , ఏనుగు గాంధీ, జిల్లా సమితి సభ్యులు షేక్ యాకూబ్, మాదుగుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ 19 వ డివిజన్ అధ్యక్షులు మరియు నగర కార్యదర్శులు ఒకరైన దారమళ్ళ భాస్కర్ శివరాం పాల్గొని వరద నరసింహారావుని అభినందించారు. యూత్ నాయకులు చందు, సిద్దు శ్రీను, తిప్పట్ల వెంకీ, ఉమా, కన్నెబోయిన ముత్తయ్య, తాళ్లూరి శ్రీను, సుశీల, నాగమణి, నారపోగు నాగమణి, రేణుకా తదితరులు పాల్గొన్నారు.

## గంగారాం తండాలో ఘనంగా నాభి శిలా, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



**కారేపల్లి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గంగారం తండ గ్రామంలో ఆదివారం నాభిశిల, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం స్థానిక సర్పంచ్ నునావత్ కిరణ్ కుమార్, శాంతి లీల దంపతుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో పాల్వంచ పట్టణానికి చెందిన ఆదినారాయణ పురోహిత బృందం చే నిర్వహించారు. గ్రామ ప్రజలంతా ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. విగ్ర ప్రతిష్ట అనంతరం సామూహిక పూజలు నిర్వహించి పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు, ఎంతో భక్తి భావంతో గ్రామములోని దంపతులు అందరూ పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. గ్రామమంతా బంధువులతో భక్తిశ్రద్ధలతో, యువతతో కలకలలాడింది. గ్రామ యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని పూజా కార్యక్రమాలు, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## నూతన వధువును ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు



**చింతకాని ఏప్రిల్25ప్రజాజ్యోతి ప్రతినిధి :** మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ హుస్సేన్ – హస్సినా దంపతుల కుమార్తె షేక్ షాహిన – సయ్యద్ ఫైసల్ షాదీ ముబారక్ కు హాజరై ఆశీర్వదించిన జగన్నాధపురం కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో.. మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, వార్డ్ సభ్యులు తోటకూరి హరీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు అరువురి వెంకటేశ్వర్లు, తాళ్లూరి రమేష్, తన్నీరు పుల్లయ్య, మండేపూడి కిషన్ రావు, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, వార్డ్ సభ్యులు కాసిమాల శ్రావణ్, గమ్మిడి ప్రసాద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యరమాల ప్రసాద్, ముల్లంగి కోటయ్య, గుడిపూడి నరసింహారావు, గ్రామ మైనార్టీ శాఖ అధ్యక్షులుఎస్ కే సైదా, కొత్తపెల్లి రామకోటి, కాసిమాల విజయ్, అశోక్, ఎరకల వెంకటేష్, తదితరులు, పాల్గొన్నారు.

## అగ్నికి అహుతి అయిన మొక్కజొన్న పంట



**కారేపల్లి, ఏప్రిల్ 26,ప్రజా జ్యోతి:**సింగరేణి మండల పరిధిలోని గుంపెల్ల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల ముగ్గురు రైతులకు సంబంధించి మొక్కజొన్న చేను లో ఆదివారం మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు ఆరు లక్షల రూపాయలకు పైగా మొక్కజొన్న కంకులు కాలిపోయి తీవ్ర నష్టం వాటిల్లింది.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.సింగరేణి మండల పరిధిలోని గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన గుగులోతు రామదాసు నాలుగు ఎకరాలు, కుమ్మరి పాపారావు రెండున్నర ఎకరాలు, మాదారం గ్రామానికి చెందిన నల్లాడి ఉపేందర్ రెండు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు.పంట పూర్తిగా చేతికొచ్చిన తర్వాత కూలీలతో మొక్కజొన్న కంకులు చేను లోనే పోగు చేశారు.గత మూడు రోజులుగా విపరీతమైన ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఆదివారం మధ్యాహ్న సమయంలో రైతులు ఇండ్ల వద్దకు వచ్చారు.ఆ సమయంలో అగ్ని ప్రమాదం జరగడంతో ముగ్గురు రైతులకు సంబంధించి 8 ఎకరాల్లో పండిన మొక్కజొన్న పంట కాలి బూడిదయింది.తమ కనుల ఎదుటే పండిన పంట అగ్నికి ఆహుతి అవుతుంటే రైతులు రోదిస్తున్న తీరు హృదయ విదారకంగా మారింది.దీంతోపాటు చేను లో విద్యుత్ మోటర్లు కూడా ఈ అగ్నికి కాలిపోయాయి.చేను లో మంటలు వస్తున్నాయని సమాచారం తెలుసుకున్న రైతులు అగ్నిమాపక సిబ్బందికి పోలీసులకు ఫిర్యాదు చేశారు.మండల వ్యవసాయ అధికారి ఈ సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలాన్ని వద్దకు వచ్చి అగ్ని ప్రమాదాలకు గల కారణాలను పరిశీలించారు. నష్టపోయిన రైతులు రోధిస్తూ ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ ఘటనకు సంబంధించిన బాధిత రైతులు కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



**చింతకాని ఏప్రిల్25(ప్రజాజ్యోతి ప్రతినిధి:**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు నాగులవంచ శివాలయం నందు వాసవి మాత జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది వాసవి మాత జన్మదినాన్ని రాష్ట్ర పండుగ అధికారికంగా జరపాలని జీవో జారీ చేసి ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గ సహచరులకు ఆర్యవైశ్య సంఘం చింతకాని మండలం తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం జరిగింది అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పూజా కార్యక్రమం అష్టోత్తర పూజా కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగుబండి వెంకటనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు తెలుకుంట్ల శ్రీనివాసరావు నాగులవంచ ఈ వైశ్య అధ్యక్షులు ఎనిశెట్టి రాజేశ్వరరావు ఆర్యవైశ్య పెద్దలు వెచ్చము గపతిరావు ఎనిశెట్టి వెంకటరాజ కృష్ణారావు ఇమ్మడిశెట్టి నారాయణరావు ఇమ్మడిశెట్టి రాము దేవి శెట్టి వినోబా కొత్త మాసు నరేష్ ఆత్మకూరి నాగేశ్వరరావు మెట్టపల్లి శ్రీనివాసరావు తెలుకుంట్ల శంకర్రావు తెలుకుంట్ల జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మే 2 వ తేదీన ఖమ్మంలో జరిగే సమావేశాన్ని జయప్రదం చేయండి

**సత్తుపల్లి ఏప్రిల్26(ప్రజా జ్యోతి)**స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మే నెలలో 2 వ తారీఖు శనివారం రోజున సాయంత్రం 6.45 గంటలకు ఖమ్మంలో భారీ బహిరంగసమావేశంజరుగుతుందని,ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు అత్యధికసంఖ్యలో పాల్గొంటున్నారు అని సత్తుపల్లి పరిసర ప్రాంతాల యువకులు కూడా పాల్గొనాలని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో జమాతే ఇస్లామీ హింద్ నేతలు హమీద్ మహమ్మద్ ఖాన్,స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు అబ్దుల్ హఫీజ్, జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సాధిఖ్ అహ్మద్, ఎస్ ఐ ఓ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ ఫరాజ్ అహ్మద్ పాల్గొంటారు అని, ఖమ్మం జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళా క్షేత్రం, పెవిలియన్ గ్రౌండ్ వెనుక సమావేశం జరగనుంది అని తెలిపారు.

## బీటెక్ విద్యార్థినికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత రూ 78 వేల ఆర్థిక సాయం



**కల్లూరు ఏప్రిల్ 26: ప్రజా జ్యోతి** తండ్రి మరణంతో ఆగిపోయే దశకు చేరిన బీటెక్ విద్యార్థిని చదువుకు స్ఫూర్తి ఫౌండేషన్ అండగా నిలిచింది. కల్లూరు స్థానిక అంబేద్కర్ నగర్‌కు చెందిన మెరియర్ దయానా కుటుంబానికి రూ.78 వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకుంది. దయానా తండ్రి గార్నెట్ బ్రతుకుదెరువు కోసం 25 ఏళ్ల క్రితం కేరళ నుంచి కల్లూరుకు వలస వచ్చారు. ఇక్కడే అద్దె ఇంట్లో ఉంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఇటీవల అనారోగ్యంతో గార్నెట్ మరణించడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. దయానా తల్లి నాగమణి ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ కుటుంబ భారాన్ని మోస్తున్నారు. కొడుకు డిగ్రీ చదువుతుండగా, కూతురు దయానా బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతోంది. తండ్రి మరణంతో తలెత్తిన ఆర్థిక ఇబ్బందుల కారణంగా దయానా బీటెక్ ఫీజు కట్టలేక చదువు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో తల్లి నాగమణి స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావుని కలిసి తమ కుటుంబ పరిస్థితిని వివరించారు.రామారావు వారి వివరాలను పరిశీలించి, వెంటనే ఎన్నారై దాతల దృష్టికి తీసుకెళ్లారు. దాతల సహకారంతో దయానా విద్యాభ్యాసానికి అవసరమైన రూ.78 వేల చెక్కును ఆదివారం స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయంలో రామారావు దయానా, ఆమె తల్లి నాగమణికి అందజేశారు. ఈ సందర్భంగా దయానా, ఆమె తల్లి, బంధువులు, స్నేహితులు సహకరించిన దాతలకు, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్‌కు, సభ్యులు వరకా రామారావుకి, వాలంటీర్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన సర్పంచ్ చాపల మడుగు వీరబాబు



**చింతకాని ఏప్రిల్25(ప్రజాజ్యోతి ప్రతినిధి:**చింతకాని మండలంలోని తిర్లాపురం గ్రామంలో గోగుల సత్యనారాయణ( లేటు ) ఈశ్వరమ్మ దంపతులు కుమారుడు వెంకటేష్ మానస వివాహం అంగరంవైభవంగా నిర్వహించారు. ఈ వివాహానికి గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నూతన దంపతులు ఒక్కరినొక్కరు అనున్యంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తిర్లాపురం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గోగుల నరసింహారావు,తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, బంధువులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరి మాతా జయంతి





**వేంసూరు, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి** ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని సత్తుపల్లి పట్టణంలో,వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో ఆర్యవైశ్యులు వారి కుల ఆరాధ్యదైవం అయిన శ్రీ పెనుగొండ వాసవీ కన్యకాపరమేశ్వరి మాతా జయంతి వేడుకలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.అమ్మవారికి వేద పండితులచే ప్రత్యేక విశిష్ట పూజలు కుంకుమపూజలు చేశారు.అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో:పోలిశెట్టి శివకుమార్,నడిపల్లి వాసుదేవరావు,పసుమర్తి శ్రీనివాసరావు,యశోద హరిరామకృష్ణ,కొత్తా రామారావు,దోసపాటి ఆంజనేయులు,కొణిజర్ల వెంకటేశ్వరరావు, ముచ్చనపల్లి మోహిని,కొణిజర్ల సునంద, అనుమోలు వరలక్ష్మి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**చింతకాని ఏప్రిల్25(ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఈ రోజు ప్రొద్దుటూరు గ్రామంలోని ఆర్ సిఎం చర్చి లో ప్రొద్దుటూరు గ్రామ వాస్తవ్యులు శ్రీ తుడుం కృష్ణయ్య -ఏసుమణి గార్ల ప్రథమ కుమార్తె స్వాతి –అశోక్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీ గురిజాల హనుమంతరావు గారు మంకెన రమేష్,వంకాయలపాటి వెంకటలచ్చయ్య బొడ్డు వెంకటరామయ్య పోనుగోటి రత్నాకర్,అంబటి వెంకట,ప్రొద్దుటూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లమోతు,రాంబాబు,మరియు పార్టీ కార్యకర్తలు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేంసూరు మండలంలో పిడమర్తి విస్తృత పర్యటన





**వేంసూరు ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని పలు గ్రామాల్లో పిడమర్తి రవి విస్తృత పర్యటన చేశారు ఇటీవల కాలంలో హైదరాబాదు పట్టణంలో ముఖ్యమంత్రి రేవంతరెడ్డి పెడమర్తిని అభినందించి ఒక ఉత్తమమైన స్థానానికి కేటాయిస్తానని చెప్పిన విషయం అందరికి తెలిసిందే తెలంగాణ పోరాటంలో ఉద్యమంలో కీలకపాత్ర వహించిన పిడమర్తి రవికి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని చాలామంది ముఖ్యమంత్రి గారికి విన్నవించుకోవడం జరిగింది ఆదివారం మండలంలో పర్యటించిన పిడమర్తి కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ ఫ లాలు అందరికి అందుతున్నాయని ప్రజాపాలనలో ప్రజలకు అవసరతలు గుర్తించి వారికి తగిన న్యాయం చేస్తున్నామని ప్రజాపాలన ద్వారా ఈరోజు ప్రజలందరు చాలా సంతోషం గా ఉన్నారు అని చెప్పారు ఆయన ఈరోజు వేం సూర్ మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి అనేకమంది ని కలవడం జరిగింది.

## కథా రచన పోటీలలో శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ సాహిత్య అకాడమీ మరియు జిల్లా ప్రైవేట్ పాఠశాలల సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 25, 26 తేదీలలో ఖమ్మంలోని పంచాయతీ రాజ్ భవన్ కార్యాలయంలో నిర్వహించిన కథా రచన శిక్షణ మరియు పోటీ కార్యక్రమాలలో మీనవోలు లోని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి తరగతుల వారీగా జిల్లా ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. శ్రీ భాస్కర మెమోరియల్ పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థి శ్రీలం సత్యనారాయణ రెడ్డి మరియు ఏడవ తరగతికి చెందిన తవిటి రాజ్యలక్ష్మి ద్వితీయ స్థానాలు సాధించగా, 9వ తరగతి విద్యార్థిని దొరెడ్ల జయశ్రీ తృతీయ స్థానాన్ని పొందారు. వీరికి ప్రముఖ సాహితీవేత్త మరియు కథా రచయిత శ్రీ నామిని సుబ్రహ్మణ్యం నాయుడు మరియు విద్యావేత్త ముప్ప శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. విజయం సాధించిన విద్యార్థులను శ్రీ భాస్కర మెమోరియల్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ భట్లపెనుమర్తి సూర్యనారాయణ డైరెక్టర్ బీ వెంకటేశ్వరరావు ప్రిన్సిపాల్. వై శ్రీదేవి , తెలుగు ఉపాధ్యాయులు రావూరి గిరిబాబు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# సత్తుపల్లిలో శ్రీ చైతన్య పేరిట పాఠశాల లేదు

**• ఎంఈఓ రాజేశ్వర రావు**



**సత్తుపల్లి ఏప్రిల్26(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి పట్టణంలో శ్రీ చైతన్య పేరిట ఏ పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు లేదని సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరరావు స్పష్టంచేశారు.ప్రభుత్వ గుర్తింపు లేని విద్యాసంస్థల్లో పిల్లలను చేర్పిస్తే భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల సమయంలో ఎదురయ్యే నష్టాలకు తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.విద్యార్థులను చేర్పించే ముందు సంబంధిత పాఠశాలకు ప్రభుత్వ గుర్తింపు ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.సత్తుపల్లిలో ప్రభుత్వ గుర్తింపు లేని శ్రీ చైతన్య పాఠశాలపై చర్య తీసుకోవాలని వచ్చిన పిర్యాదు మేరకు ఎంఈఓ రాజేశ్వరరావు పట్టణంలోని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలోఆయనమాట్లాడారు.

**ఏ పేరుతో గుర్తింపు ఉంటే ఆ పేరుతోనే...**

ప్రభుత్వ గుర్తింపు ఏ పేరుతో ఉందో అదే పేరుతో పాఠశాల నిర్వహించడంతో పాటు ప్రచారం చేయాలని తెలిపారు. లేనిపక్షంలో చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల్లోని బ్రాంచీల్లో చదివిన విద్యార్థుల ఫోటోలు, మార్కులను స్థానిక కరపత్రాల్లో ముద్రించి తల్లిదండ్రులను మోసం చేయవద్దని, అసత్య ప్రచారం చేయవద్దని యాజమాన్యాలకు సూచించారు.అలాగే, అడ్మిషన్ల పేరుతో మండుటెండల్లో ఉపాధ్యాయులను విద్యార్థుల ఇళ్ల చుట్టూతిప్పవద్దనియాజమాన్యాలకు సూచించారు. పాఠశాల విద్యాశాఖ నిబంధనల ప్రకారం అకాడమిక్ క్యాలెండర్, రెండో శనివారం సెలవు వంటి నియమాలను అన్ని విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ సమావేశంలో సత్తుపల్లి మండలంలోని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవ ఫౌండేషన్ కు నిత్యవసర సరుకులు వితరణ



**మధిర ప్రజా జ్యోతి** ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ,మరియు నవ శకం ఫౌండర్, గ్రామీణ వైద్యులు,మేకల రమేష్,కోటేశ్వరి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆదివారం మధిర పట్టణంలో ఉన్న ఆదరణ సేవ ఫౌండేషన్ నందు, నిత్య అవసర సరుకులు, వితరణ చేశారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పెళ్లి రోజు ఇంతమంది వృద్ధులు సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మనకున్న దానిలో పేదలకు అనాధలకు అభాగ్యులకు ఎంతో కొంత సహాయం అందిస్తే జీవితం సంతృప్తిగా ఉంటుందని ఆయన అన్నారు. ఇదే సందర్భంలో ఆదరణ ఫౌండేషన్ చైర్మన్ నిస్సి ని రమేష్ కోటేశ్వరి దంపతులు అభినందించారు.

## చింతకాని గ్రామం లో అర్క మల్టీ స్పెషలటి వారి ఉచిత వైద్య శిబిరం



**చింతకాని ఏప్రిల్26 ప్రజాజ్యోతి ప్రతినిధి :**చింతకాని గ్రామపంచాయతీలో సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ఆధ్వర్యంలో ఆర్కా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క వైద్య శిబిరంలో చెవి,ముక్కు,గొంతు, థైరాయిడ్, బిపి,షుగర్, మరియు జనరల్ ఫిజిషియన్, వైరల్ ఫీవర్ పాయిజన్చికిత్స, అస్తమా,దగ్గు,రక్తహీనత ట్రీట్మెంట్ సేవలు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల నుండి వృద్ధులు వికలాంగులు, రోగులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అనంతరం రోగులకు తగు సూచనలు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆర్కే హాస్పిటల్ డాక్టర్ ఆర్ రవికుమార్, డాక్టర్ తక్కెళ్ళపల్లి దుశ్యాంతరావు, డాక్టర్ కృష్ణసాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ కోలా ఉమారాణి, వార్డు మెంబర్లు పొనుగోటి బాబు, గంధసిరి లలిత, గ్రామపంచాయతీ సిబ్బంది, మనోహర్ బాబు యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా పోరాట యోధుడు, రైతు పక్షపాతి కోలేటి నాగేశ్వరరావు కు శుభాకాంక్షలు



**చింతకాని ఏప్రిల్25 ప్రజాజ్యోతి ప్రతినిధి :**ఎర్ర జెండాను గుండె నిండా నింపుకుని, కమ్యూనిజం సిద్ధాంతమే ఊపిరిగా, దశాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాల గొంతుకగా నిలిచిన అలుపెరుగని పోరాట యోధుడు, సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు మరియు రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరవనీయులు శ్రీ కోలేటి నాగేశ్వరరావుకి ఘన వందనాలు.పోరాటమే ఆయన ప్రస్థానం రైతు పక్షపాతి గా నాగలి పట్టిన రైతు కళ్లలో ఆనందం చూడటమే లక్ష్యంగా, వ్యవసాయ రంగ సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన నాయకుడు ఆయన. రైతుల హక్కుల కోసం ఎండనక, వాననక రోడ్లపై నిలిచి గర్జించిన ఆయన స్ఫూర్తి అనన్యసామాన్యం.అణగారిన వర్గాలకు అన్యాయం జరిగినప్పుడు ముందు వరుసలో నిలిచి, బాధితులకు భరోసా కల్పించిన నిఖార్సైన ప్రజా నాయకుడు.పదవుల కోసం కాకుండా, ప్రజా సేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆయన వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శం. ఆయన మాటల్లో వాడి, పోరాటంలో వేడి కమ్యూనిజం పట్ల ఆయనకున్న అచంచల విశ్వాసానికి నిదర్శనం.విదేశీ పర్యటన సందర్భంగా నేడు నాగేశ్వరరావు తన సతీమణితో కలిసి అమెరికాకు వెళ్తున్న తరుణంలో, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ, సామాన్యుడి కోసం శ్రమించే మన నాయకుడు, ఈ పర్యటన ముగించుకుని మరింత నూతనోత్తేజంతో మళ్ళీ మన మధ్యకు రావాలని కోరుకుంటున్నాము మీ అమెరికా పర్యటన సుఖమయంగా సాగాలని, క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ నాగయ్య నారపోగు కార్యదర్శి మక్క సాగు రైతుల సంఘం, చింతకాని మండలం డైరెక్టర్ ఏక్స్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ ఖమ్మం

## డీసీఎం ఢీకొని బీహార్ కు చెందిన తాపీ మేస్త్రి మృతి

**సత్తుపల్లి ఏప్రిల్26(ప్రజా జ్యోతి)**డీసీఎం ఢీకొని బీహార్ కి చెందిన తాపీ మేస్త్రి మృతి చెందిన సంఘటన పట్టణంలోని ఆదివారం చోటుచేసుకుంది. స్థానికలు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని జేవియర్ పార్క్ సమీపంలో ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు తివాచి,వినోద్ అశ్వరావుపేట వైపు వెళుతుండగా, ఎదురుగా కారు వస్తు ఉండటంతో బైక్ కి తగిలింది,ఈ క్రమంలో తివాచీ (30) రోడ్డుపై పడిపోవడంతో ఎదురుగా వస్తున్న డీసీఎం ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందినాడు. మృతుడు గోద్రెజ్ ఫ్యాక్టరీలో తాపీ మేస్త్రి గా పనిచేస్తున్నాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రాములు వైద్యానికి కొత్తూరు పాలక వర్గం ఆర్థిక సహాయం



**సత్తుపల్లి ఏప్రిల్26(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల ఇందిరమ్మ రేవంత్ రెడ్డి కాలనీ కి చెందిన రాములు అనే వ్యక్తి అనారోగ్యం తో బాధ పడుతున్నాడు.ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి,ఆరోగ్య పరిస్థితులపై తెలుసుకొని వైద్యానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాములు వైద్యానికి తమవంతుగా సహాయం చేశామని,ఇంకా భవిషత్ లో అవసరం ఉంటే సహాయంగా ఉంటామని అన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం

**• ఐఎన్.టీ.యూ.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు**



**సత్తుపల్లి ఏప్రిల్26(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల స్పందించి సీఎం రేవంత్ రెడ్డి వారి సమస్యలను పరిశీలించినట్లే, సింగరేణి కార్మికులు సమ్మెకు దిగక ముందే వారి సమస్యలను వెంటనే పరిష్క రించాలని,ఐ. ఎన్.టి.యు.సి సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. .ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్,తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజర్, బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ సారథ్యంలో యూనియన్ సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ క్రమంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి అనేకమార్లు చర్చలతో, సమావేశం ద్వారా, మెమోరాండం ల ద్వారా తీసుకెళ్లిన విషయాలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందిం చి, తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి సంస్థ గత 137 సంవత్సరాలుగా కార్మికుల కృషి తోనే అభివృద్ధి చెందుతూ, వారి రక్తం చెమటల ఫలితంగా లాభాల బాటలో నడుస్తూ ప్రభుత్వానికి ఆర్థికంగా తోడ్పడిందని తెలిపారు. ఇలా లాభాల్లో ఉన్నటువంటి సింగరేణి సంస్థ అకారణంగా నేడు సంస్థ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, కొత్త ప్రాజెక్టులు చేపట్టలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తపరిచారు. సింగరేణి భవిష్యత్తు కొరకు కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు,అలాగే కార్మికుల సంక్షేమానికి సంబంధించి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. సొంతింటి పథకం అమలు, అలవెన్సులపై చెల్లిస్తున్న ఇన్కమ్ టాక్స్ రియంబర్స్మెంట్, మెరుగైన పదోన్నతులు, మెడికల్ బోర్డులు వెంటనే నిర్వహించాలి. అలాగే ఇతర కార్మిక సంక్షేమ అంశాలు ప్రధాన 15 డిమాండ్లను ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిశీలించిన విధంగానే, సింగరేణి కార్మికుల సమస్యలు కూడా ప్రభుత్వం వెంటనే పరీక్షించాలని డిమాండ్ చేశారు. ఐ.ఎన్.టి.యూ.సి ఆధ్వర్యంలో కార్మికులకు భాగస్వామ్యంతో తీవ్ర ఆందోళనలు,సమ్మెళకు దిగాల్సిన పరిస్థితి నెలకొనక ముందే ప్రభుత్వం సానుకుల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నూతన వధువుకు మట్టా ఆశీర్వాదం

**సత్తుపల్లి ఏప్రిల్26(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన నాగం రాంబాబు వారి కుమార్తె వివాహ వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై,నూతన వధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యామాల ముత్యాలరావు, మున్సిపల్ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు,బండారు మరేశ్వరావు, కావేటి అప్పారావు, బెజవాడ శ్రీనివాసరావు, కోటమర్తి జవహర్లాల్, కొండపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

